# సీఎంకు సమస్యల.. స్వాగతం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఈపల్లెలో రీసర్వే తరువాత 4,96351 ఎకరాల భూమి ఉన్నట్లు తేల్చారు. అందులో పట్టా భూమి 120185 ఎకరాలు, ప్రభుత్వ భూమి 734.84 ఎకరాలు, ఇనామ్ భూమి 131.65 ఎకరాలు ఉంది. భూ యాజమాన్యం హక్కు కలిగిన రైతులు 2,071 మంది ఉన్నారు. ఎలాంటి సమస్య లేని రైతులు 1791 ఉంటే వారికి సీఎం పాసు పుస్తకాలు అందజేయనున్నారు. 280 మంది రైతులకు చెందిన సాగు భూముల్లో వివిధ సమస్యలు వల్ల పట్టాలు సిద్ధం చేయలేదు. అందులో 93 మంది రైతుల సమస్యలు పరిష్కరించినా పాసు పుస్తకాలు ముద్రించలేదు. 187 మంది రైతులకు పట్టా పుస్తకం కోసం నిరీక్షణ తప్పడం లేదు. సీఎం చంద్రబాబు పుస్తకాలు పంపిణీ చేస్తున్న గ్రామంలోనే ఈ పరిస్థితి ఉంటే. మిగిలిన గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉందో ఇట్టే తెలుస్తుంది.

**సర్వే రికార్డుల్లో మాయాజాలం..! :** జిల్లాలో 472 రెవెన్యూ గ్రామాల పరిధిలో 15 లక్షల ఎకరాల భూములున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో మూడు విడతల్లో 252 గ్రామాల్లో సుమారు 2.25 లక్షల ఎక రాల్లో రీసర్వే చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తొలుత ప్రతి మండలంలో ఒక రెవెన్యూ గ్రామం ఎంపిక చేసి రీసర్వే చేశారు. ఆ తరువాత ఒక్కో గ్రామంలో రీసర్వే చేస్తూ వెళ్తున్నాడు. ఇంత వరకు బాగానే ఉన్నా. సర్వే రికార్డుల్లో మాయాజాలం ఏమిటో అధి కారులకే ఎరుక ఇప్పటికే రీసర్వే వల్ల భూవిస్తీర్ణంలో తప్పులు దొర్లడం తో వాటిని సరి చేసుకోవడానికి రైతులు పడుతున్న అవస్థలు ఎన్నో.

**టిడ్కో ఇళ్లు ఎప్పుడిస్తారు? :** పట్టణ పేదలకు సొంతింటి కల నిజం చేయాలని గత టీడీపీ ప్రభుత్వం ఏపీ టిడ్కో ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇళ్లు మంజూరు చేసింది. టిడ్కో ఇళ్ల నిర్మాణాలు 90 శాతానికి పైగా పూర్తయ్యాయి. 2019 మేలో జగన్ సారథ్యంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక టిడ్కో ఇళ్ల వ్యవహారం వెనక్కిపోయింది. రూ. వందల కోట్లు ఖర్చు చేసి నిర్మించిన ఇళ్లు నిరుపయోగంగా మారాయి. ముళ్లకంప పెరిగింది. ఇనుప కడ్డీలు తుప్పు పట్టాయి. ఇళ్లలో దొంగలు పడి విద్యుత్ వైర్లు దోచుకెళ్లారు. మళ్లీ టీడీపీ కూటమి ప్రభుత్వం రావడంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురించాయి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పట్టించుకోకపోవడంతో .. టిడ్కో ఇళ్లు ఎప్పుడిస్తారని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఇళ్లలో చేరిన పేదలు తాగునీరు, రోడ్లు, రవాణా.. వంటి సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు. కొందరు ఖాళీ చేసి వెళ్లిపోతున్న సంఘటనలు ఉన్నాయి. గ్రామాల్లో తిష్ట వేసిన సమస్యలు పనులు లేక, తినడానికి తిండి కరవై కర్నూలు పశ్చిమ పల్లెలు వలస బాట పట్టాయి. పండుటాకులు, పసిపిల్లలను ఇంటి వద్ద వదిలి కొత్తదారులు వెతుక్కుంటున్నాయి. కొన్ని గ్రామాల్లో చదువుకునే చిన్నారులు సైతం బడిమాని తల్లిదండ్రుల వెంట నడుస్తున్నారు. ఆదోని, ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు, పత్తికొండ నియోజకవర్గాల పరిధిలో వలసలు పెరిగాయి. ఫలితంగా పల్లెలు కళ తప్పుతున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ లో అధిక వర్షాలు, నకిలీ పత్తి విత్తనాలు, తెగుళ్లు రైతులను చిత్తు చేశాయి. రెండోసారి వేరే పంట వేసినా వర్షాభావ పరిస్థితులు దెబ్బతీశాయి. హంద్రీనీవా, ఎల్లెల్సీ ప్రధాన కాల్వలకు కొన్ని రోజులపాటు నీటి సరఫరాలో అంతరాయం మరింత నష్టం మిగిల్చింది. ఉపాధి పనులు చేసుకుందామన్నా అనుకూల పరిస్థితులు లేవు. కూలీలతోపాటు నష్టాలు మూటగట్టుకున్న రైతు కుటుంబాలు వలసబాట పట్టాయి. తెలంగాణ, కర్ణాటక, ఏపీలోని గుంటూరుకు వేలాది కుటుంబాలు తరలి వెళ్లిపోతున్నాయి.

**రోడ్లు.. గుంతలు..! :** పంచాయతీరాజ్ శాఖ నిర్వహణలో ఉన్న గ్రామీణ రహదారులు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. ఎమ్మిగనూరు మండలంలోని అన్ని పంచాయతీరాజ్ శాఖ రహదారులు గుంతలు పడిపోయి కనీసం నడవడానికి వీలులేకుండా మారాయి. రహదారులపై రాళ్లు పైకి లేచిపోయి ద్విచక్రవాహనాలు, ఫోర్వీలర్స్ ప్రమాదాలకు గురై వాహనచోదకులు తీవ్రంగా గాయపడుతున్నారు. గత ఏడాది భారీ వర్షాలకు గండ్లు పడినప్పటికి మట్టి పోయకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో ఆయా గ్రామాల ప్రజలు ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**గ్రావెల్ మాఫియా..! :** అక్కడ ముందు రోజు కనిపించిన కొండ మరుసటి రోజుకు ఆకారం మారిపోతుంది. రాత్రికి రాత్రే విచ్చలవిడిగా జరుపుతున్న అక్రమ తవ్వకాలతో కొన్ని కొండలకు బోడి గుండ్లు అవుతుంటే.. మరికొన్ని అసలు మాయమైపోతున్నాయి. ఇసుక పరిస్థితి కూడ ఇదే. తుంగభద్ర నది ఇసుకతో అధికార పార్టీ చోటా నేతలు ప్రతి నెలా కోట్ల రూపాయలు దోచుకుంటున్నారు. నది నుంచి రోజూ ట్రక్కుల్లో, ట్రాక్టర్లతో తరలిస్తుంటారని అంచనా. ఒక్కో ట్రక్కుకు రూ.. వేలల్లో వసూలుచేస్తారు. ఎమ్మిగనూరు నియోజక పరిధిలో వాగులు, వంకలు, నదీ తీరమంతా గోతులు పెట్టి తవ్వేస్తున్నా.. అడిగే నాధుడు లేడు. రాత్రంతా ఇసుక ట్రాక్టర్ లు, ట్రక్కుల్లో రవాణ చేస్తూనే ఉంటాయి. అది కారులెవరూ పట్టించుకోరు వాళ్లవి కాక వేరే వాహనం ఇసుకతో రోడ్డెక్కడానికి వీల్లేదంట.? ఎవరు అలా ఎందుకు చేస్తున్నారంటే.. అన్ని వేళ్ళు కూటమి నాయకుల వైపే చూపిస్తున్నాయి. ఎమ్మిగనూరు నియోజక వర్గంలో కొండలకు బోడిగుండ్లు అవుతున్నాయి. ప్రకృతి రమణీయతకు కేరాఫ్ ఉండే ఎర్రమట్టి కొండల్ని గ్రావెల్ కోసం తొలిచి పారేస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే.. ఒకప్పుడు ఇక్కడ కొండ ఉండేదని చెప్పుకోవాల్సిన పరిస్థితులు వస్తాయని మాట్లాడుకుంటున్నారు. స్థానికంగా, గ్రావెల్ మాఫియాకు రాజకీయ అండదండలు పుష్కలంగా ఉండటంతో..... చెలరేగిపోతున్నట్టు చెప్పుకుంటున్నారు. వ్యవహారం మొత్తం కూటమి నాయకుల ప్రధాన అనుచరుల కనుసన్నల్లోనే జరుగుతోందని విమర్శలున్నాయి.

**పేదల బియ్యం పక్కదారి..! :** ప్రభుత్వం ఏదైతే ఏమి.. అధికారులు ఎవరుంటే మాకేమి మా అక్రమ వ్యాపారానికి అడ్డుపడేదెవరు.? ఎప్పటి నుంచో వ్యాపారం చేసుకుంటున్నాం.. కొత్తగా వ్యాపారంపై దాడులు చేసి సీజ్ చేసినా ఏమవుతుంది? ఇదీ రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం చేసే వారి తీరు. పబ్లిక్ గా పట్టపగలే రేషన్ బియ్యాన్ని రవాణా చేసుకొని తూకం వేసుకొని గోడౌన్లో నింపుకునే పరిస్థితి ఎమ్మిగనూరు మండలంలో కనిపిస్తోంది. యథేచ్ఛగా ఎమ్మిగనూరు, గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం జరుగుతున్నా అడ్డుకట్ట వేసే వారే లేరనే విమర్శలు ఉన్నాయి. పలుమార్లు అధికారులు దాడులు నిర్వహించినప్పటికీ అవి నామమాత్రమేనని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పేద ప్రజల ఆకలి తీర్చడంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న పౌరసరఫరాల సేవలలో తీవ్ర అక్రమాలు జరుగుతున్నాయి. పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యం మాఫియా లో అధికారులు, అధికార పార్టీకి చెందిన కొంతమంది వ్యక్తుల సహకారంతో పక్కదారిలో అవధులు దాటుతునట్ల సమాచారం.

**ఎమ్మిగనూరులో పేట్రేగిపోతున్న కబ్జాదారులు..! :** గూడు లేని పేద వాడికి గత రాష్ట్ర ప్రభుత్వం గూడు నిర్మించుకునేందకు ప్రభుత్వ స్థలం ఇవ్వాలని నిర్ణయించుకుంది. అయితే ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో పూర్తి నివేదిక ఇవ్వాలని అప్పటి రెవిన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో రెవిన్యూ అధికారులు మిలటరి కాలనీ, శివన్న నగర్, ఉప్పర కాలనీలను గుర్తించి సర్వే నంబర్లతో పాటు, మ్యాప్ ను కూడ అందచేశారు. దీంతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిరు పేద కుటుంబాలను గుర్తించి రెండు సెంట్ల పట్టా భూమిని ఒక్కొక్కరికి అందచేశారు. దాదాపు ఇలా మిలటరి కాలనీ, శివన్న నగర్, ఉప్పర కాలనీ మొత్తం కలిపితే దాదాపు వేల సంఖ్యలో పట్టాలు మంజూరు చేసినట్లు సమాచారం. అయితే ఈ పట్టా భూములపై కొంతమంది అధికార పార్టీకి చెందిన రియల్ మాయగాళ్లు కన్నేసి.. దాదాపు "వందకు.. పైగా పట్టాలు కబ్జా చేసినట్లు బాధితులు ముందుకు వచ్చి వారి గోడును వినిపిస్తున్న దృశ్యాలే ఇందుకు సాక్ష్యంగా చెప్పవచ్చు.

**బెల్ట్ షాప్ ల బాగోతం :** ఎమ్మిగనూరులో క్షేత్రస్థాయిలో మాత్రం కొంతమంది అక్రమార్కులు బరితెగిస్తున్నారు. ఇష్టారాజ్యంగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్ శాఖాధికారులు మామూళ్ల (మత్తు) లో జోగుతున్నారనే విమర్శలున్నాయి. దీంతో మద్యం అక్రమ విక్రయదారులు, బెల్టు షాపుల నిర్వాహకులు యథేచ్ఛగా తమ దందా కొనసాగిస్తున్నారు.

**కూటమిలో అసమ్మతి స్వరాలు..! :** వైసీపీ ఐదేళ్ల పాలనలో టీడీపీని దెబ్బ కొట్టడానికి జగన్ ఎన్ని విశ్వప్రయత్నాలు చేసినా పార్టీని క్షేత్రస్థాయిలో కార్యకర్తలు బతికించుకుంటూ వచ్చారు. జగన్ అరాచక పాలనతో నేతలే భయపడి దాక్కునే పరిస్థితి వచ్చింది. కొందరు కార్యకర్తలు మాత్రం భయపడకుండా పార్టీని అధికారంలోకి తెచ్చుకునే వరకు జెండాను దించకుండా పనిచేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తోంది. కానీ నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలను పట్టించుకునే వారు కరువయ్యారని అసమ్మతి స్వరాలు వినిపిస్తున్నాయి. పార్టీలో ఎలాంటి హోదా లేకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో గానీ బయట గానీ తమకు ఎలాంటి గుర్తింపు లేదని వాపోతున్నారు. పార్టీ అధికారంలోకి వస్తే తమకు ఎక్కడో ఒకచోట స్థానం దక్కుతుందని ఆశించారు. ఇప్పుడా ఆశలు సన్నగిల్లుతున్నాయని బహిరంగంగా వాపోతున్నారు. పార్టీలు మారకుండా టీడీపీ తో దశాబ్దాలుగా ఉన్నవారి కంటే. పార్టీలు మారినా ఒక వర్గం వారికే ప్రాధాన్యత ఉంటోందని విమర్శిస్తున్నారు. పార్టీలు మారే వారికోసం పనులు చేస్తే పార్టీ నీ నమ్ముకొన్న వారి పరిస్థితి దారుణంగా ఉన్నాయి, మరి సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ కోసం కష్టపడిన సీనియర్ నాయకులు, కార్యకర్తలను గుర్తించి న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నారు.

## పార్టీ బలోపేతానికి.. కట్టుబడి పనిచేస్తా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఈ పదవి ఇచ్చి గౌరవించిన చంద్రబాబు నాయుడు నమ్మకాన్ని నిలబెట్టాలని కోరారు. అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కృష్ణమ్మ భావోద్వేగంగా మాట్లాడుతూ, 2004 నుండి పార్టీలో సాధారణ కార్యకర్తగా పనిచేస్తున్న తనను గుర్తించి,నారా చంద్రబాబు నాయుడు , నారా లోకేష్ ఈ బాధ్యతను అప్పగించడం సంతోషంగా ఉందన్నారు.అలాగే తనను ప్రోత్సహించిన నాయకులకు ధన్యవాదాలు తెలియచేశారు నా ప్రతి అడుగు పార్టీ పటిష్టత కోసమే ఉంటుందని నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను ముందుంటానని భరోసా ఇచ్చారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. నాగరాజు యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాన్య కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని, వారికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.వి. పార్థసారథి, నియోజకవర్గ ఇన్ చార్జిలు వైకుంఠం జ్యోతి, ఎన్. రాఘవేంద్ర రెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, విక్రమ్ సింహ్, కప్పట్రాల బొజ్జమ్మ, మాన్వి దేవేంద్రప్ప, వై. నాగేశ్వరరావు యాదవ్ తో పాటు పలువురు కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

## ఏసీబీ వలలో.. మున్సిపల్ అధికారులు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఆత్మకూరు పట్టణానికి కొత్తపేటకు చెందిన నాయబ్ సయ్యద్ సజ్జత్ అలీ మ్యారేజ్ ఫంక్షన్ హాల్ నిర్మించేందుకు వీఎల్టి సర్టిఫికెట్ ఇవ్వాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ను సంప్రదించడం జరిగిందన్నారు. దీనికోసం మున్సిపల్ కమిషనర్ 20. వేలు ఖర్చు అవుతుందని తెలిపారని ఫిర్యాదుదారుడు నిన్నటి దినం అనగా బుధవారం ఏసీబీ కార్యాలయాన్ని సంప్రదించారని తెలిపారు. 20 వేల రూపాయలను మున్సిపల్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగి బిల్ కలెక్టర్ అయిన భాస్కర్ కి ఇవ్వాల్సిందిగా కమిషనర్ చెప్పినట్లు తెలిపారు. ఫిర్యాదు దారుని సమాచారం మేరకు రూ 20. వేలులంచం బిల్ కలెక్టర్ తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందన్నారు. బిల్ కలెక్టర్ ను విచారించగా మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ఆదేశాల మేరకే 20వేల రూపాయలను తీసుకున్నట్లు తెలిపారు అన్నారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, బిల్ కలెక్టర్ భాస్కర్ ఆయన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు ఆత్మకూరు ప్రాంతంలో అవినీతి అక్రమాలకు పాల్పడే అధికారులపై తక్షణమే బాధితులు ఏసీబీ అధికారులను ఆశ్రయిస్తే న్యాయం జరుగుతుందని పలువురు బాధితులు వాపోతున్నారు ఆత్మకూరు పట్టణంలో మరో నాలుగు శాఖల అధికారులపై ఏసీబీ నిగా ఉన్నట్లు విశ్వసనీయమైన సమాచారం

## రాయలసీమ ఎత్తిపోతలకు.. చంద్ర గ్రహణం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఈ చీకటి ఒప్పందం కుదరడం వల్లే పర్యావరణ అనుమతిపై కేంద్ర అటవీ,పర్యావరణ శాఖ నిర్వహించిన సమావేశాల్లో ఈఏసి సభ్య కార్యదర్శి అడిగిన వివరాలను బాబు సర్కార్ కావాలనే ఇవ్వలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా ఎలాంటి ప్రయోజనం లేదని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు వ్యాఖ్యానించడం విడ్డూరంగా వుందన్నారు. గ్రేటర్ రాయలసీమ కోసం ఎత్తిపోతల పథకం సాధించే వరకు వైయస్ఆర్‌సిపి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సిఎం అంజాద్‌ఖాన్, మాజీ ఎంపిలు పోచా బ్రహ్మానందరెడ్డి, గోరంట్ల మాదవ్, బుట్టారేణుక, అనంత వెంకట రామిరెడ్డి, మాజీ శాసన సభ్యులు డిఎల్ రవీంద్రారెడ్డి, కాటసాని రామిరెడ్డి, కంగటి శ్రీదేవి, కేతిరెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అమర నాథరెడ్డి, బద్వేల్ ఎంఎల్ఏ డాక్టర్ పద్మ, ఎంఎల్‌సి ఇసాక్ బాష,రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, జల్సా రవిచంద్రారెడ్డి, నందికొట్కూరు ఇన్‌చార్జ్ ధార సుధీర్, వైకాపా నాయకులు గంగుల ప్రభాకరరెడ్డి, శిల్పా రవిచంద్రా రెడ్డి, బుడ్డాశేషిరెడ్డి, జూపాడు బంగ్లా మండల కన్వీనర్ తోకల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆకుల సలాం సేవలు అభినందనీయం



**ఆత్మకూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** సుదీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబ పోషణకు పేదరికం అడ్డు రావడంతో మరోవైపు అనారోగ్యంతో కోలుకోలేని స్థితిలో నిస్సహాయం కోల్పోతూ దాతలు ఇచ్చే సహాయం కోసం ఎదురుచూస్తూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఏ క్షణమైన ప్రాణం పోయే పరిస్థితి ఉన్నప్పటికీ నాకంటూ సహాయం చేసేవారు ముందుకు వస్తారు అనే ఆలోచనతో ఉన్న నిరుపేద కుటుంబానికి మానవత్వం చాటుకొని పరిధిలోని కురుకుంద గ్రామానికి చెందిన కిడ్నీ బాధితుడు అస్లాం భాషకు ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆకుల సలాం భాష రూ 5000 నగదు ఆర్థిక సహాయాన్ని అందించాడు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆకుల సలాం భాష మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో ఎంతోమంది అనారోగ్యంతో బాధపడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదరికంతో నలుగుతున్న అస్లాం భాష కుటుంబానికి అధిక సహాయం అందించడం ఆ దేవుడిచ్చిన గొప్ప వరం అని కొనియాడారు. మానవత్వంతో ప్రతి మనిషి తను సంపాదించిన దాంట్లో పేదరికంతో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ నిరుపేద కుటుంబాలకు మనం సంపాదించిన దాంట్లోనే ఆర్థిక సహాయం అందిస్తే ఆ కుటుంబానికి భరోసా కల్పించిన వారం అవుతామని తెలియజేశారు.

## ఇంటిపన్ను సకాలంలో చెల్లించాలి

**కర్నూలు మున్సిపల్, ఫి బ్రవరి 5, ప్రభాతవార్త:** ఇంటి పన్ను సకాలంలో చెల్లించాలని యుఆర్‌డి సుబ్బారావు కోరారు. గురువారం ఆయన మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో పంచాయితీ సెక్రెటరీ నాగరాజు ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటిపన్ను వసూలు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర భ్ంగా ఆయన మాట్లాడుతూ ఇంటిపన్ను సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించాలన్నారు. గ్రామాల్లో కొళాయి, ఇంటి పన్నులు సకాలంలో చెల్లించేందుకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈనెల 15 లోపు ప్రతిఒక్కరు ఇంటిపన్ను, కొళాయి పన్నుచెల్లించాలని ఆయన కోరారు. గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

## చెట్లను నరికారు, చెత్తను మరిచారు



**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** ధర్మపేటలో చెట్లను నరికి రోడ్డు మీదనే పడేయడం వలన చెత్తతో ట్రాఫిక్ ఇబ్బందులు ధర్మపేట కాలనీలోని దయల్‌బాగ్ రాధాస్వామి చారిటబుల్ హోమియో డిస్పెన్సరీ వద్ద తీవ్ర అవస్థలు నెల కొన్నాయి. డాక్టర్ భాస్కర్ రెడ్డి ఉచిత హోమియో వైద్యశాల దగ్గర వైద్యం అందిస్తుండటంతో రోజూ పెద్ద సంఖ్యలో రోగులు ఇక్కడికి వస్తుంటారు. ఇటీవల కరెంటు పనుల పేరుతో అధికారులు వైర్లకు అడ్డంగా ఉన్న చెట్లను కొట్టి, వాటి మొద్దులను రోడ్డుపైనే వదిలివేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. డిస్పెన్సరీకి వచ్చే రోగులు, రోడ్డుపై వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెత్తను వెంటనే తొలగించాలని మున్సిపాలిటీ అధికారులను ధర్మపేట కాలనీవాసులు కోరుతున్నారు.

## బి ఉప్పలూరు, బి తాడిపత్రి చెంచులకు ఆర్థికసాయం

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిదిలోని ఎర్రగుడి స్వర్ణగ్రామ పరిధిలో ఉన్న బి.తాడిపత్రికి చెందిన చెంచుకాలనీ వాసులకు పీ-4 కింద 12 కుటుంబాలు ఎంపికైనందున వీరికి ఎంపీడిఓ దస్తగిరి బాబు ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదరి ్శ వెంకట సుబ్బయ్య మరియు సివిఏటి విజయలక్ష్మీ,అదేగ్రామానికి చెందిన కుమ్మరి రామయ్య, తలారి నాగేంద్ర, రాంమోహన్ వీరు ఒక్కొక్క చెంచుకుటుంబానికి రూ.500 చొప్పున 12 మంది చెంచు కుటుంబాలకు ఆర్థికసాయం అందించారు.ఈఆర్థికసాయంతో చెంచుకుటుంబాలు ఆనందం వ్యక్తంచేశాయి.

## టీడీపీ జిల్లా అధ్యక్షురాలికి శుభాకాంక్షలు తెలిపిన ఆదోని నేతలు



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త;** కర్నూలు జిల్లా కేంద్రంలో గురువారం కర్నూలు జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. జిల్లా కమిటీ అధ్యక్షురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన గుడిసె కృష్ణమ్మ,ఉపాధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసిన ఎమ్మిగనూరు చంద్రశేఖర్, ఆదోని నియోజకవర్గానికి చెందిన బసవరాజు, రంగన్న, ట్రెజరర్‌గా వాల్మీకి రవి, కార్యదర్శిగా మదిర వీరేష్‌లకు ఆదోని టీడీపీనేతలు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోలినేని సూర్యనారాయణ, యువ నాయకులు భూపాల్‌చౌదరి, మారుతినాయుడు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్‌చౌదరి, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, ఏనుగుల వెంకటరమణ, వాల్మీకి వెంటకేష్, సత్యనారాయణ పాల్గొన్నారు. పార్టీ బలోపేతమే దిశగా సమిష్టిగా కృషి చేయాలని వారికి తెలియజేశర.



## నేడు కొత్తపేటలో మస్తానన్‌లిస్వామి ఉరుసు



**దేవనకొడ, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త;** మండలంలోని కొత్తపేట గ్రామంలో శుక్రవారం మస్తాన్‌వలిస్వామి ఉరుసు జరుగుతున్నట్లు గ్రామ పెద్దలు, నిర్వాహకులు తెలిపారు. స్వామివారి ఉరుసు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉరుసు, శనివారం జియారత్ కార్యక్రమాలు జరుగుతున్నట్లు గ్రామ పెద్దలు తెలియజేశారు. భక్తాదులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

## బెలుం గ్రామంలో అక్షరాంధ్ర కార్యక్రమం

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బెలుం గ్రామంలో గురువారం ఎంపీడివో దస్తగిరిబాబు, ఏపీఎం, పంచాయితీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది విఒఏఎస్ రిజిస్ట్రేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈసందర్భంగా ఎంపీడివో దస్తగిరిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈకార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందని నిరక్షరాస్యలను అక్షరాస్యులు చేయాలనే ఈకార్యక్రమ ఉద్దేశమన్నారు. విఆర్వో నారాయణరెడ్డి, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకలకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



**బండిఆత్మకూరు, ఫి బ్రవరి 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓంకారక్షేత్రంలో ఈనెల 14 నుంచి 18 వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు రావాలని ఆలయ చైర్మన్ అల్లె చెన్నారెడ్డి, ఆలయ అధికారి నాగప్రసాద్, ధర్మకర్తల మండలి సభ్యులు చంద్రశేఖర్‌లు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేశారు. మొదట ఆలయ అర్చకులు చక్రపాణి శర్మ వేదమంత్రాలతో ఆశీర్వదించి ఆహ్వానపత్రికను అందజేశారు. అదేవిధంగా మండల ఎంపీడీవో గాయత్రి తహశీలా ్దర్ పద్మావతి మరికొంత మంది మండల అధికారులకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయ చైర్మన్ అల్లె చెన్నారెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా భక్తులు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా క్షేత్రంలో ప్రత్యేక కార్య క్రమాలు కూడ ఏర్పాటు చేశామన్నారు.

## ఢిల్లీ జంతర్‌మంతర్ మహాధర్నాలో చాగలమర్రి ఎస్టీయు ఉపాధ్యాయులు




**చాగలమర్రి, ఫి బ్రవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టెట్ నుంచి ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులకు మినహాయింపు, జీపిఎస్‌రద్దు పాఠశాలల విలీనం, మూసివేత తదితర అంశాలపై దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈమహాధర్నాకు చాగలమర్రికి చెందిన ఎస్టీయు ఉపాధ్యాయులు శివశంకర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించడం, కేజీబివి రెసిడెన్షియల్ స్కూల్ యాజమాన్యాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు ఎంటిఎస్ అమలుచేయడం, ఓపీఎస్ అమలుచేయడం జరగాలని ధర్నాలో పాల్గొంటున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల డిమాండ్లు అమలుచేయాలని కోరారు.

## ఖాళీ బిందెలతో గూడూరు నగర పంచాయతీని ముట్టడించిన మహిళలు



**గూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** తాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మహిళలు గూడూరు నగర పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. గురువారం గూడూరు పట్టణంలోని సింగనగేరి కాలనీల్లో తీవ్ర స్థాయిలో తాగు నీటి ఎద్దడితో ప్రజలు అల్లాడిపోతున్న స్థానిక నగర పంచాయతీ అధికారుల తీవ్ర నిర్లక్ష్యం వహించడంతో అధికారుల వైపల్యాలతో కాలనీ వాసులు ఖాళీ బిందెలను పట్టుకొని కార్యాలయంను చుట్టుముట్టి నిరసన వ్యక్తం చేయడం గమనార్హం. గత రెండు దశాబ్ద కాలం నుంచి ఈ కాలనీల్లో తాగు నీటి ఇబ్బందులతో అల్లాడుతున్నా అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదని మహిళలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యను పట్టించుకోవాలని వార్డు కౌన్సిలర్లు అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకునే వారు కరువవయ్యారన్నారు. పాలకులు మారినా అధికారులు మారినా తమ కాలనీ వాసుల గొంతులను తడపడలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు తాగు నీటి అందించక పోయినా తాము ఒక నెల తాగు నీటి కొళాయిలకు పన్ను కట్టక పోతే వెంటనే తొలగిస్తారని, తమ నుంచి పన్నులు వసూలు చేసే శ్రద్ధ ఇదే మాదిరిగా తాగు నీటిని ఎందుకు అందించడం లేదని వాపోయ్యారు. అంతే గాక తమ కాలనీల్లో సి.సి రోడ్ల వసతి కూడా సరిగా లేవని,ఇక్కడ కనీస సౌకర్యాలు,వసతులు లేక అల్లాడి పోతున్నామని ఈ గోడును ఆలకించేవారే కరువయ్యారన్నారు. ఇప్పటికైనా తమ కాలినీ సమస్యలను పట్టించుకోక పోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని మహిళలు హెచ్చరించారు.

## ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడపాలి



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త;** రాష్ట్రవ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం అమలులో ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 67 శాతం నుంచి 98 శాతానికి పెరిగిందని, ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణణగా ఆర్టీసీ బస్సులు పెంచాలని సీపీఎం పార్టీ పట్టణ, మండల కార్యదర్శులు లక్ష్మన్న, లింగన్న, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న, నాయకులు వెంకటేష్, భీమ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ మహమ్మద్ రఫిక్‌ను కలిసి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా స్త్రీలు అవస్థలు పడుతున్నారన్నారు. అలాగే సకాలంలో స్కూళ్లకు, కాలేజీలకు విద్యార్థులు చేరుకోలేక పోతున్నారన్నారు. ఒక పక్క ఆక్యుపెన్సీ పెరగడంతో బస్సులు పాతవి కావడంతో తరచూ మధ్యలోనే ఆగిపోతున్నాయన్నారు. పెరిగిన ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. ఇప్పటికైనా బస్సుల సంఖ్యను పెంచి, సమయవేళలకు నడపాలని కోరారు.

## మోటారుసైకిల్ దొంగ అరెస్టు



**నంద్యాల, పిబ్రవరి 5,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలో వరుస మోటారు బైకు దొంగతనాలకు పాల్పడు తున్న దొంగను ఎయస్‌పి జావలి, పర్యవేక్షణలో సిసిసయస్ సిబ్బంది ఒకటవ పట్టణ సిఐసుదాకరరెడ్డి సంయుక్తంగా అరెస్టు చేశారు.గత నెల 25వ తేదిన 15.30గంటల సమయంలో కర్నూలు టౌన్ చెందిన డమానరసప్న అనే వ్యక్త నంద్యాల బస్టాండువద్ద తన మోటారు బైకు పార్కింగ్ చేసి బస్సు విచారన కొరకు లోపలికి వెళ్లి వచ్చే సరికి తన యొక్క బైకు కనిపించలేదు ఈఘటనపై బాదితుడు పిర్యాదు చేయగా కేపసు నమోదు చేసి దర్యాన్తు చేసి రాబగని సమాచరాము మేరకు ఈ రోజు ఉదయం 11.30 నిమిషాలకునంద్యాల చెరువు కట్ట వద్ద వాహనా తనికీ లో బాగంగా షేక్ మహమ్మద్ వలిఅను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి మైదు మోగారు బైకులు స్వాదీనము చేసుకున్నామని సిఐ చెప్పార్రు.

## 7న రంజాన్ దార్మిక సదస్సు

**నంద్యాల, పిబ్రవరి 5, ప్రభాతవార్తప్రతినిధి :** ఈ నెల 7వ తేదిన సాయంత్రము 5గంటలకు నంద్యాల మున్సుపల్ టౌన్ హాలు నందు జమాతుల్ ఉలేమా వల్ అఇమ్మ ఫౌండేషన్ ట్రస్టు రంజాన స్వాగతిస్తు దార్మికయసదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులుహజ్రత్ అబ్దుల్‌హాదీసాహెబ్ చెప్పారు. వారు మాట్లాడుతూ ఈదార్మిక సదస్సుకు హైదరాబాబు బెంగుళ్లూరు చెందిన మత పెద్దలు తమసందేశాలను, రంజాన్ మాసములో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరిసాంత్రి చెప్పారు.

## ప్రమాణస్వీకారంకు తరలివెళ్లిన గోనెగండ్ల నాయకులు



**గోనెగండ్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** జిల్లా తెలుగుదేశం పార్టీ్ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, అలాగే కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారంకు గురు వారం గోనెగండ్ల నుంచి టీడీపీ నాయకులు పెద్ద సంఖ్యలో ప్రత్యేక వాహనాలలో తరలివెళ్లారు. ప్రభుత్వానికి మద్దతుగా నినాధాలు చేశారు.తరలివెళ్లిన నాయకులు సింగిల్‌విండొ ప్రెసిడెంట్ రామాంజినేయులు, టీడీపీ సీనియర్ నాయకుడు బేతాల బడేసా, మండల కన్వీనర్ తిరుపతయ్యానాయుడు,ప్రధాన కార్యదర్శి రమణచౌదరి, నూరఅహ్మద్, కాంట్రాక్టర్ షేక్షావలి, అడ్వకేట్ చంద్రశేఖర్,పొలుకల్లు వెంకటేష్,అక్బర్‌వలి,మార్కెట్ యార్డు డైరెక్టర్ ఫకృద్దీన్, బబ్లు, మహల్ రహంతుల్లా,కొత్తింటి ఫకృద్దీన్,టీడీపీ నాయకులు ఉన్నారు.

## కేంద్రబడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు నిధులు శూన్యం



**తుగ్గలి,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త :** కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన నిధులు శూన్యమని మాజీ ఎమ్మెల్యే ఈశ్వర్‌రెడ్డి కుమారుడు సిపిఎం సీనియర్ నాయకులు ఎర్రగుడి భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎర్రగుడి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా శీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైన బడ్జెట్ అని ఆయన ఆరోపించారు. సామాజిక న్యాయం అన్న భావన కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలలో ఎక్కడ కనిపించలేదన్నారు. మాటలలో సబాకాసాథ్ విధానాలలో కొద్ది మందికి సౌకర్యం, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న హామీలకు ఈ బడ్జెట్‌లో ఎలాంటి ఆధారం లేదన్నారు.. కనీస మద్దతు ధరకి చట్టబద్ద హామీపై ఒక్క మాట లేదన్నారు. ఎరువుల సబ్సిడీ తగ్గింపు, వ్యవసాయ పెట్టుబడుల స్థబ్దత రైతులను మరింత అప్పుల్లోకి నెట్టే ప్రమాదం ఉందన్నారు.పోలవరం జాతీయ ప్రాజెక్టుకు రూ.21 వేల కోట్లు అవసరం ఉండగా కేవలం రూ. 300ల కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. చంద్రబాబునాయుడు 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తానని చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమే తప్ప మరొకటి లేదన్నారు. ఇది మమ్మాటికి కార్పొరేట్ బడ్జెట్ అని దీనిని ప్రజలందరు వ్యతిరేకించాలని ఆయన పిలుపు నిచ్చారు.

## పియంయఫ్‌యంఈ పథకాన్ని సద్వినియోగము చేసుకోండి



**నంద్యాల, పిబ్రవరి 5, ప్రభాతవార్త :** కేంద్రము ప్రభుత్వం అమలు చేస్తున్న పియంయఫ్‌యం ఈ పధకానికి పొదపు మహిళలు సద్వినియోగము చేసుకోవాలని యంపిడిఓ వరప్రసాదు అన్నారు.అక్షర అంద్రా కార్యక్రమంలో బాగంగా గురువారము మండల మహిళా సమాఖ్య కార్యాలయంల ఎపియం చంద్రశేఖరు అద్వక్షతన అక్షరా అంద్రా కార్యక్రంము నిర్వహించారు. ఇందులో పాల్గొన్న యంపిడిఓ మాట్లాడుతూ ప్రతి పొదపు మహిళ పియఫ్‌యంఈ పధకానికి సద్వినియోగము చేసుకోవాలని చెప్పారు. ఈ పథకము కింద అమార ఉత్పత్తులు చేసే పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం రాయితీని కల్పిస్తున్నదని చెప్పారు. దీనికి సంబందించి లక్షకు రాయితీ రూ 35000 ఉంటుందని చెప్పారు.దీనిని హర్టికల్చరు సంస్థ అందిస్తుందని చెప్పారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి05,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేష పజలను నిర్వహించింది.ప్రతి గురువారం దేవస్థానసేవగా(సర్కారీ సేవగా)ఈ కైంకర్యం జరిపించబడుతోంది.ఈ పూజకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచా మృతృాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి.లోకద్దరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తా త్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతితీ.అందుకే ఈ వృక్షాన్ని దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు.వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

# దేశావ్యాప్త సమ్మె..



కర్నూలు,. ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి : ఈనెల 12వతేది జరుగు దేశావ్యాపితే సమ్మెను జయప్రదం చేయాలని సి. ఐ.టి.యు.జిల్లా కార్యదర్శి ఎం.డి. అంజిబాబు, ఎ. ఐ.టి.యు. సి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. మునెప్ప కార్మికులకు పిలుపు నిచ్చారు.సి. ఐ.టి. యు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ ,ఎ,ఐ.టి.యు.సి. నగర కార్యదర్శి అధ్యక్షతన స్థానిక ఏం.పి.పి.హాల్ నందు జిల్లా సదస్సు జరిగింది. ఈసదస్సు లోవారు మాట్ల డుతూ కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 29 రకాల కార్మిక చట్టాలను మార్పులు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావడం జరిగిందని అన్నారు. సంఘం పెట్టుకునే హక్కు, భేరసారాలు ఆడే హక్కు, సమ్మె చేసే హక్కు అన్నీ కూడా కోల్పోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులు లేబర్ కోడ్స్ వల్ల చాలా ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని అన్నారు. ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి సునీయా కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సమ్మె జయప్రదం చేయడం కోసం కృషి చేస్తామని తెలి యజేశారు. బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి రామరాజు మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ లో పనిచేస్తున్న ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిఎస్ఎన్ఎల్ లో ఉద్యోగులందరూ సమ్మెకు జయప్రదం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు ఎ .పి.రైతు సంగం జిల్లా కార్యదర్శి సంపన్న గౌడు ,రైతు సంఘాలుగా రైతులందరిని సమీకరిస్తామని తెలిపారు .ఈ సదస్సులో ఎస్. యు సి ఐ జిల్లా కార్యదర్శి నాగన్న, రైతు సంఘం జిల్లా రాష్ట్ర నాయకులు జగన్నాథం వ్యవసాయ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ రామకృష్ణారెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి రాయుడు, జనరల్ ఇన్సూరెన్స్ నాయకులుజంద్యాల. రఘుబాబు, సిఐటియు ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు మనోహర్ మాణిక్యం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు ఏఐటియుసి జిల్లా నాయకులు లెనిన్ బాబు ఏఐటీయూసీ నగర అధ్యక్షులు బి.వెంకటేష్, డిప్యూటీకాదర్శి రామాంజ నేయులు ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ కృష్ణారెడ్డి బాబూలాలు మహిళా సమైక్య కార్యదర్శి శ్రావణి పావని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు జిల్లా నాయకులు గోపాల్, సిఐటియు నగర కార్యదర్శి నరసింహ ,నగర అధ్యక్షులు నగేష్ ,నాయకులు మహమ్మద్ రఫీ , సిఐటియు ఓల్డ్ సిటీ అధ్యక్షులు అబ్దుల్ దేశాయ్, మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పి.మద్దిలేటి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు మల్లన్నతదితరులు పాల్గొన్నారు.

## 7 నుండి మార్కెట్ యార్డ్‌లో టమోటా కొనుగోలు బంద్



పత్తికొండ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: ఈ నెల 7వ తేదీ నుండి మార్కెట్‌యార్డులో టామోటా కొనుగులు నిలపివేస్తున్నట్లు మార్కెట్‌యార్డు కార్యదర్శి ఆర్.కార్లనీస్ తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతతో మాట్లాడుతు వ్యాపారస్తులు సరుకును సుధీర ప్రాంతాలకు తీసుకెళ్ళేందుకు గిట్టుబాటు ధర సరిపోదని వ్యాపారస్తులు కొనుగోలు చేయడంలేదని తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డుకు టమోటా పంటను తీసుకురావద్దని ఆయన రైతులకు తెలిపారు.

## గాయత్రీ మాతా ఆలయంలో పూజలు



ఆస్పరి, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఆస్పరి సమీప కొండల్లోనని రామతీర్థం క్షేత్రంలో వెలసిన శ్రీ పంచముఖీ గాయత్రీమాతా 23వ పురస్కారించుకొని గురువారం వేద పండితులు అనిల్ శర్మ, రూపామోహన్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించరు. ఉదయం అమ్మవారికి అమర్నాథ్ లింగం, ద్వాదశ జ్యోతిర్లింగానికి, శ్రీ శనగల బసవన్న, శ్రీఅభయాంజనేయస్వామి దేవతామూర్తులకు ప్రత్యేక అలంకరణ అశేష పూజలు నిర్వహించారు. ప్రాత:కాల పూజ దిశాహోమం, మూలమంత్ర జపం,రుద్ర,దుర్గా, పవమాన హోమం, మంగళనిరాజనం, ప్రసాద వినియోగం, **సాయంత్రం :** పల్లకి సేవ, దిశా హోమములు ప్రదోక్షకాల పూజ, మహామంగళహారతి, ప్రసాద వినియోగం రాత్రి ఒరుగంటియామిని బృందంచే నాటక ప్రదక్షణ, భజన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, పురుషోత్తంరెడ్డి, ముత్యాలరెడ్డి, లాయర్ మాధవకృష్ణ, శ్రీనువాసరెడ్డి, రాజప్ప, గుర్రప్ప, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## ప్రజ్ఞా వికాసం పరీక్షలో పాల్గొని జయప్రదం చేయండి



ఆదోనిలీగల్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త; ప్రజ్ఞా వికాసం పరీక్షలో పాల్గొని 10వ తరగతి విద్యార్థులు తమ ప్రతిభను కనబరచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం అందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ, యూటీఎఫ్ నిర్వహిస్తున్న పదో తరగతి మోడల్ పరీక్ష ప్రజా వికాసంలో పాల్గొని పదో తరగతి విద్యార్థులు జయప్రదం చేయాలన్నారు. ఆదోని డివిజన్ వ్యాప్తంగా పరీక్ష 09-02-2026 సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 3;30 గంటలకు మోడల్ పరీక్షలో ప్రతిభ కనబరిచి విద్యార్థులకు జిల్లా టాప్ 10 మరియు మండల, పట్టణ, నగర స్థాయిలో 1,2,3 బహుమతులు ప్రతి స్కూల్‌కి ఫస్ట్ బహుమతిని కూడా ఇవ్వడం జరుగుతుం దన్ననరు. పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు ఇప్పటి నుంచే మార్కులు, ర్యాంకులు, గ్రేడ్లు సాధించి తమ భవిష్యత్‌కు బాటలు వేసుకునే అన్వేషణలో నిమగ్నమై పరీక్షలో పేపర్ ఎలా వస్తుందో అనే ఆలోచనలో ఉన్నారు. విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టి మనోధైర్యాన్ని ఈ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల్లో ధైర్యం నిలిపేందుకు ప్రముఖ విద్యావేత్త, కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు పర్యవేక్షనలో ఎస్ఎఫ్, యూటీఎఫ్ పట్టణ కమిటీలు సంయుక్తంగా ఈ ప్రజ్ఞా వికాసం నిర్వహిస్తుందని, పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పరీక్ష పదో తరగతి సిలబస్ నుంచి వంద మార్కులకు పరీక్ష ఉంటుందని, తెలుగు,ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష ఉంటుందన్నరు. సబ్జెక్టుల వారీగా లెక్కలు-20, ఎన్.ఎస్.-10, పీఎస్-10, ఇంగ్లీష్-20, తెలుగు-10, హిందీ-10, సోషల్-20 మార్కులకు పేపర్ తయారు చేస్తున్నామన్నారు. ఈ పరీక్ష ఒక మార్కు ప్రశ్నా పద్ధతిలో ప్రశ్నలు ఉంటాయన్నారు. ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సంజయ్, కార్యదర్శి శశిధర్, ఉమాకాంత్, ఆలీబాషా, నాగరాజు పాల్గొన్నారు.

## ఉదారతను చాటుకున్న జక్కయ్య

– చర్చి నిర్మాణానికి రూ.20 వేలు అందజేసిన వైసీపీ నాయకుడు



మంత్రాలయం, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త; మండల పరిధిలోని బూదూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు జక్కయ్య మరోమారు తన ఉదారతను చాటుకున్నారు. అనాథలకు, ఆపదలో ఉన్న వారికి, దేవాలయాల నిర్మాణాలకు తన సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని నిరూపించాడు. గురువారం తన స్వగృహంలో చర్చి నిర్మాణానికి ఆర్థిక సాయం చేశారు. ఆదోని మండలం కుప్పగల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పరిశుద్ధ ఆలయం చర్చి నిర్మాణానికి రూ.20 వేలు ఆర్థిక సాయం చేశారు. సంఘం కాపరి దానియేలుకు ఈ నగదును అందజేశారు. అనంతరం సంఘ కాపరి, సంఘ పెద్దలు జక్కయ్యను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. సంఘ పెద్దలు శివప్ప, శాంతిరాజు, వేణుగోపాల్, తాయన్న పాల్గొన్నారు.

## గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రి స్థాయి 30 పడకలకు పెంచాలి

– మండల కాం గ్రెస్ ధర్నా



గోనెగండ్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : మండల కేంద్రమైన గోనెగండ్లలోని ప్రభుత్వ అసుపత్రిని 30 పడకల స్థాయికి పెంచాలని గోనెగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ కాన్వీనర్ కాశీంవలి డిమాండ్ చేశారు.గురువారం ప్రభుత్వ ఆసుపత్రి ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు.ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాధాలు చేశారు.ఈ సందర్భంగా కాశీంవలి మాట్లాడుతూ గతంలో గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రి 30 పడకల స్థాయి ఉండేదని అయితే గత కొన్నెళ్ల క్రితం ఆరు పడకల ఆసుపత్రిగా మార్చి వేశారని ఆయన అన్నారు. మండలంలోని 28 గ్రామాల ప్రజల చుట్టు పక్కల గ్రామాల ప్రజలు గోనెగండ్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకునేవారని తెలిపారు.స్థాయిని తగ్గించడం కారణంగా వైద్యులు సిబ్బంది తగ్గిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో మండలంలోని ప్రజలు వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని దీంతో ప్రాణాపాయం జరిగే అవకాశలు ఉన్నాయని ఆయన తెలిపారు.కావున ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టైలర్ నజీర్,కటికే సోకు,బిల్లల్ మాబాషా,మండల యూత్ నాయకులు చాంద్‌బాషా, గౌండ భాషా,మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



హాలహర్వి, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త; సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ వరలక్ష్మీ హెచ్చరించారు. గురువారం మండలంలోని చింతకుంట గ్రామంలో సచివాలయాలను తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు పింఛన్ పంపిణీలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు.ఎవరైనా పింఛన్ల పంపిణీలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుని విధుల నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. సచివాలయ ఉద్యోగులు కొంతమంది సమయ పాలన పాటించడం లేదని ఆరోపనలు వినిపిస్తున్నాయన్నారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్‌కు సరెండర్ చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈమె వెంట ఈఓపీఆర్‌డీ నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, ఓంప్రకాష్, నరసింహా, రామకృష్ణ, ఆయా గ్రామాల సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మట్టి నమూనా పరీక్షలు తప్పనిసరి



హాలహర్వి, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త; ప్రతి ఏటా రైతులు మట్టి నమూనా పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవలని ఏఓ జిలానీబాషా అన్నారు. గురువారం మండలకేంద్రమైన హాలహర్విలోని పంట పొలాల్లో మట్టి నమూనా పరీక్షలు నిర్వమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని సూచించారు. సేంద్రీయ ఎరువులతో చీడ, పీడ తెగుళ్ల నివారించవచ్చన్నారు. అలాగే సాగు చేసిన పంటలను రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని తెలిపారు. పంట నమోదు చేసుకున్న రైతులకే పంటల బీమా తదితర సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. మిరపలో వైరస్ తెగులు రాకుండా వైరస్ కలుగజేసే తామర పురుగుల నివారణకై ఎకరాకు 10 చొప్పున నీలంరంగు జిగురు అట్టలు ఏర్పాటు చేయాలని సూచించారు. వేరుశనగ పురుగు నివారణ కోసం వేపనూనె పిచికారి చేయాలన్నారు. తిక్కాకు మచ్చ తెగులు నివారణ కోసం ప్రొపికొనజోల్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు, రైతులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల నిర్మించలేని సీఎం గో బ్యాక్...

– ఆదోని రెవెన్యూ డివిజన్‌ను జిల్లాగా ప్రకటించాలి – పీడీఎస్‌యూ నాయకుల డిమాండ్




ఆదోనిటౌన్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త; ఆదోని పట్టణంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలను నిర్మాణం చేయక ప్రైవేటీకరణ చేస్తున్న సీఎం చంద్రబాబునాయుడు గో బ్యాక్ అని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్ అన్నారు. గురువారం ఆయన స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లడుతూ ముఖ్యమంత్రి పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి కలుఒట్ల గ్రామంలో పర్యటించనున్నారన్నారు. ఈ పర్యటన సందర్భంగా పీడీఎస్‌యూ సూటిగా ప్రశ్నిస్తోందన్నారు. పశ్చిమ ప్రాంత అభివృద్ధికి ఏం చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఆదోనిలో ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణం గత ప్రభుత్వం 70 శాతం పూర్తి చేసిందని, కూటమి ప్రభుత్వం నిర్మాణం పూర్తి చేయకుండా ప్రైవేటీకరణ చేసేందుకు పూనుకోవడం తగదన్నారు. అలాగే వెనుకబడిన ఆదోని ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించి అభివృద్ధి చేయాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, అమర్, అసీఫ్, సిద్ధు తదితర నాయకులు పాల్గొన్నారు.

## గో సంరక్షణ,నిత్యన్నదాన వితరణకు దాతలు విరాళం





శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు హైదరాబాద్ వాస్తవ్యులు లక్ష్మి నారాయణరెడ్డి అనుదాత రూ.1,00,000/-ల విరాళమును పర్యవేక్షకులు కె.శివప్రసాద్‌కు అందజేసారు.అదే విధంగా గోసంరక్షణ పథకానికి కృష్ణజిల్లా గన్నవరం వాస్తవ్యులు శ్రీరామమూర్తి దంపతులు రూ.1,23,456/-ల విరాళంను పర్యవేక్షకురాలు టి.హిమబిందుకు దాతలు అందజేసారు.ఇరువురు దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## హొళగుంద మండల అభివృద్ధిని మరిచిన అధికారులు



హొళగుంద, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త; కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీతి అయోగ్ అస్పిరేషన్ బ్లాక్‌లో ఎన్నికైన హొళగుంద మండలంలం అభివృద్ధి గురించి ప్రభుత్వ యంత్రాంగానికి పట్టడం లేదని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చిదానంద, సింగిల్ విండో డైరెక్టర్ ఏఈఎన్ ప్రసాద్ అన్నారు. గురువారం వారు హొళగుందలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.2023 జనవరి 7వతేదీన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేతులమీదుగా ప్రారంభించబడిన నీతి అయోగ్ అస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాం ఇంత వరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. హొళగుంద మండలంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, ఈ మండలంలో సరైన వైద్యం, తాగునీటి సమస్య, ప్రజలకు సరైన ఉపాధి లేదన్నారు. ఇక్కడ సరైన రోడ్లు లేవని, మండలంలోని 23 గ్రామాల్లో పారిశుద్ధ్య లోపం ఎక్కడ చూసినా కనిపిస్తోందన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక వెనుకబడిన మండలంగా నిర్ణయించినప్పటికీ ఈ మండల సమస్యలను నీతి అయోగ్ దృష్టికి తీసుకుని వెళ్లాలని కోరారు. రెండు రోజుల క్రితం నీతి అయోగ్ ప్రోగ్రామ్‌లో అధికారులు తూతూ మంత్రంగా నిర్వహించారన్నారు. ఈ ప్రోగ్రాం గురించి ప్రజాప్రతినిధులు గానీ, విలేకరులకు గానీ తెలపలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు కళ్ల తెరిచి హొళగుంద మండలాభివృద్ధికి పాటుపడాలని కోరారు. బీజేపీ నాయకులు మహేష్, ఉలిగన్న, కాశీ విశ్వనాథ్‌గౌడ్ పాల్గొన్నారు.

## హిందువులపై దాడులు ఆపాలి




నందికొట్కూరు,ఫిబ్రవరి 5.ప్రభాతవార్త: హిందువులపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని, హిందూ దేవాలయాల ఆస్తులను పరిరక్షించాలని కోరుతు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలో జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో పటేల్ సెంటర్, మున్సిపల్ కార్యాలయాల మీదుగా నిరసన ర్యాలీ చేసి రెవిన్యూ కారా ్యలయం వద్ద డిప్యూటి తహసిల్దార్ సోమేశ్వరీదేవికి వినతి పత్రం అందజేశారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బుగ్గన చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాక్షుడు రామయ్య, జిల్లా కార్యదర్శి కిషోర్‌కుమార్, భజరంగదళ్ సంతెజక్ రాజశేఖర్‌రెడ్డి, విహెచ్‌పి ప్రఖండ కార్యదర్శి నవీన్‌కుమార్‌యాదవ్, ప్రఖండ సంతెజక్ పాణ్యం నరేంద్ర మాట్లాడుతు రోజురోజుకు హిందువులపై దాడులు అధికమవుతున్నయని, ఇటీవల పట్టణంలో జరిగిన సంఘటన దారుణమని వారు ఖండించారు. హిందూ దేవాలయాల ఆస్తులను పరిరక్షించేందుకు అందరు కృషి చేయాలని వారు పిలుపు నిచ్చారు. బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్; బిజెపి పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు, రూరల్ అధ్యక్షుడు డా.వీరం మురళీధర్‌రెడ్డి, బిజెపి నాయకులు అశ్వీనీకుమార్, భానుప్రకాష్‌రెడ్డి, శివదీక్షాస్వాములు, అయ్యప్పస్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భూ రీ సర్వే పకడ్బంధిగా చేపట్టాలి



ఆలూరు,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త: మండల పరిధిలోని కురుకుంద గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ సర్వే ను ప్రభుత్వ అధికాఆరులు రైతులకు ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని కురుకుంద టిడిపి నాయకుడు వాల్మీకి శ్రీరాములు తెలిపారు. గురువారం ఆలూరు టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు కురుకుంద గ్రామంలో భూ రీ సర్వే చేస్తున్న అధికారులను కలిసి గ్రామంలో రైతుల మధ్య ఎలాంటి గొడవలు సృష్టించకుండా సర్వేను నిర్వహిం చాలని, రైతులు తమపొలాలకు సంభంధించిన పత్రాలను భూ రీసర్వే అధికారులకు చూపించి సహకరిం చాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే మండల తహాసిల్దార్‌కు ఆర్జీ ఇవ్వాలని ఆయన కోరారు.

## ముగిసిన దస్తగిరి స్వామి ఉరుసు ఉత్సవాలు



ఆస్పరి,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త: మండల పరిధిలోని ములుగుంద గ్రామంలో శ్రీదస్తగిరి స్వామి ఉరుసు ఉత్సవాలు గురువారంతో ముగిశాయి. జియారత్ పురస్కారించుకొని హాజారత్ దస్తగిరి స్వామి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉరుసు ఉత్సవాలకు మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణి ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి మొక్కులు తీర్చుకున్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉరుసు ఉత్సవాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆస్పరి సి.ఐ.గంగాధర్ ఆధ్వర్యంలో భంధధోబస్తు ఏర్పాటు చేశారు. దర్గా కమిటీ నిర్వాహకులు నర్సిరెడ్డి, కృష్ణమూర్తి, చిన్నాయప్ప, రామకృష్ణారెడ్డి, వెంటరామయ్య, సర్పంచ్ శ్యామలమ్మ, ఎంపిటీసీలు వీణారెడ్డి, లక్ష్మిదేవి, స్వాములవారి మునిమనవళ్ళు ముంతాన్ పీరాసాహెబ్, శంషుద్దీన్‌సాహెబ్, దాదాపీర్ సాహెబ్, హాఫీజ్‌రహంతుల్లాసాహెబ్, రోషన్ పీరాసాహెబ్, మాసుం పీరాసాహెబ్, దంపతులు మల్లికార్జునరెడ్డి, బొబ్బిలి ప్రభాకర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, శ్రీనువాసరెడ్డి, సొసైటి సీఈఓ నరసింహుడు, హానుమంతు, తిక్కయ్య, కరుణాకర్, యల్లప్ప పాల్గొన్నారు.

## ముక్కెళ్ళలో శ్రీశ్రీశ్రీ మస్తానయ్య స్వామి ఉరుసు



తుగ్గలి,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త: మండల పరిధిలోని ముక్కెళ్ళ గ్రామంలో శ్రీశ్రీశ్రీ మస్తానయ్య స్వామి ఉరుసు మహోత్సవం 6న గంధం, 7న ఉరుసు, 8న జియరత్ నిర్వహించడం జరుగుతుందని గ్రామ పెద్దలు, నిర్వాహాకులు తెలిపారు.. ఉరుసు సంధర్బంగా స్వామివారి దర్గాకు ప్రత్యేక విధ్యుత్ కాంతులతో అలంకరించారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. శ్రీశ్రీశ్రీ మస్తానయ్యస్వామి ఉరుసు మహోత్సవం సంధర్బంగా 6న రాత్రి ఎనిమిది గంటలకు అష్టమాంకములు అను గొప్ప పౌరాణిక నాటకం ఉంటుందని నిర్వాహాకులు తెలిపారు. 7న అంతరాష్ట్ర గిరక బండి పోటీలు, రాత్రి ఏడు గంటలకు చెక్క భజన కార్యక్రమం, 8న గ్రామ పెద్దలు, ప్రజల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను నిర్వహించబడుతుందన్నారు. ఉరుసు ఉత్సవాల సంధర్బంగా బుల్లేని బ్రదర్స్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారని వారు తెలిపారు. ఉరుసు మహోత్సవం సంధర్బంగా శ్రీశ్రీశ్రీ మస్తానయ్యస్వామిని భక్తులు దర్శించుకొని వారి కృపకు పాత్రులు కావాలని గ్రామపెద్దలు తెలిపారు.

## టీడీపీ జిల్లా అధ్యక్షురాలికి శుభాకాంక్షలు తెలిపిన నేతలు



దేవనకొండ, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త; కర్నూలు నగరంలోని ఎమ్మార్సీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో గురువారం కర్నూలు జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షురాగా గుడిసె కృష్ణ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి పాల్గొని టీడీపీ నూతన జిల్లా అధ్యక్షురాలికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ా వారు మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని, పార్టీకి పనిచేసిన వారికి పదవులు వస్తాయన్నారు. బడుగు, బలహీనవర్గాల వారికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని తెలిపారు. నూతన అధ్యక్షురాలు సారథ్యంలో జిల్లాలో టీడీపీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## జిల్లా టీడీపీ అధ్యక్షురాలి ప్రమాణ స్వీకారోత్సవంలో..



హొళగుంద, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త; కర్నూలు జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన టీడీపీ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ప్రమాణ స్వీకార మహోత్సవ వేడుకల్లో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో హొళగుంద టీడీపీ మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి గోవిందుగౌడ్, టీడీపీ మాజీ కన్వీనర్ వీరన్నగౌడ్, సీనియర్ నాయకులు రామంజిని, దిడ్డి నాగప్ప, హుసేన్‌పీరా, మండల మైనార్టీ అధ్యక్షుడు ముల్లా మోయిన్, భీమ తదితర నాయకులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మకు పుష్పగుచ్ఛాలు అందజేసి హృదపూర్వయక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజాసేవలో కొత్త అధ్యాయానికి ఇది ఆరంభం కావాలని నాయకులు ఆకాంక్షించారు.



– టీడీపీ జిల్లా అధ్యక్షురాలికి శుభాకాంక్షలు తెలియజేసిన హొళగుంద నాయకులు :



కర్నూలు జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున హొళగుంద మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేసగిరి, జిల్లా జెడ్పీటీసీల సంఘం మాజీ అధ్యక్షులు చిప్పగిరి మీనాక్షినాయుడు, హొళగుంద మండల సింగిల్‌విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, మండల కన్వీనర్ తుంబళం తిప్పయ్య, మండల కార్యదర్శి రైస్‌మిల్ మురళీధర్, మాజీ కన్వీనర్ కోనేరు దుర్గయ్య తదితరులు జిల్లా అధ్యక్షురాలికి పూలమాలలు వేసి బొకేలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. హొళగుంద మండల టీడీపీ నాయకులు మాట్లాడుతూ నూతన టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమమ్మ టీడీపీ పార్టీకి అత్యంత విధేయత కలిగిన నాయకు రాలిగా, ఎంతటి కష్టాలు ఎదురైనా కూడా పార్టీని అంటిపెట్టుకుని, కార్యకర్తలకు మాతృమూర్తిగా నిలిచిన వారి ధైర్యం, నిరాపేక్షత, నిష్పక్షపాత పాలన ప్రతిభ పార్టీ జిల్లా నాయకవర్గానికి స్పూర్తిదాయకమన్నారు. ఆమె ఆధ్వర్యంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతమవు తుంద న్నారు. నూతనంగా ఎన్నుకోబడ్డ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను కూడా ప్రత్యేకంగా సన్మానించి పదవీ స్వీకారోత్సవంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ ప్రెసిడెంట్ కురువ మల్లికార్జున, ఎస్టీ నాయకులు ఎరుకల తిప్పేష్, వాల్మీకి భీమేష్, యువ నాయకులు ఎల్లార్తి చిదానంద, మార్లమడికి ఎస్ఎంసీ చైర్మన్ భాస్కర్, గోవిందు, గంగన్న, ఐటీడీపీ నాగేంద్ర, హనుమంతు పాల్గొన్నారు.

## పారదర్శకతకే సామాజిక తనిఖీ




కొత్తపల్లె, ఫి బ్రవరి 5, ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామి పథకం పారదర్శకంగ నిబంధనల ప్రకారం అమలు చేసేందుకు ప్రతి సంవత్సరం సామాజిక తనికీ నిర్వహించి సమీక్షిస్తున్నట్లు డ్వామా ప్రాజెక్టు డైరెక్టరు సూర్యనారాయణ అన్నారు. ఆయన గురువారం మండల కేంద్రం కొత్తపల్లి ఎంపిడివో కార్యాలయం వద్ద ఎంపీడివో మేరి అధ్యక్షతన 2024-25లో జరిగిన ఉపాది హామి అనుబంధ సంస్థ పనులపై 18వ సామాజిక తనికీ ప్రజావేదిక నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి హామి పనులు చేసి తగిన ఫోటోలు లేకపోవడం గుర్తించామన్నారు. పలు దస్త్రాల నిర్వహణపై ఆయన మండిపడ్డారు. ఈసామాజిక తనిల్లో 161 పనులపై తనిఖీచేసి వీటికి రూ.9.90 కోట్లు ప్రభుత్వం ఖర్చుచేసిందన్నారు. ఇందులో ఉపాధి హామి పథకానికి రూ.7.40 కోట్లు, పంచాయితీ రాజ్‌కు రూ.2.48 కోట్లు, ఎస్ఎస్ఏ రూ.13,500, ఐటీడీఏకు రూ.1.49 లక్షలు ఖర్చుచేసిందన్నారు. వాటిలో రూ.1.75 కోట్లు అవకతవకలు జరిగినట్లు గుర్తించామనా న్నారు. ఇందులో రూ.55,460 రికవరీ రూ.49500 పేనాల్టీకి అదేశించామన్నారు. ఉపాధి హామి పనులు కల్పించడం లో అధికారులు విఫలం కాకూడదన్నారు. పట్టణాలకు ఉపాధి కోసం వలసల నివారించి వారు నివసిస్తున్న గ్రామాల్లో ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఈపథకం పనిచేస్తుందన్నారు. ఏపీడి వెంకట రామిరెడ్డి, అడిషనల్ విజిలెన్స్ అధికారి పరమేశ్వరుడు, సామాజిక తనికీ ఎస్ఆర్‌సీ చంద్రమోహన్, ఉపాధి హామి ఏపీవో విమలమ్మ, పిఆర్ ఏఈ మద్దిలేటి, అయా అధికారులు పాల్గొన్నారు.

## తెగింది అనుకుంటున్నారా..తెచ్చారు

: కన్నెత్తి చూడని అధికారులు : ఇంతటితో అగునా..సాగునా : అక్రమణలకు అడ్డుకట్ట వేసేది ఏవరు



రుద్రవరం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: ఒకవైపు చెరువులను మింగుతున్న ఘనులు, ఇంకోవైపు కుంటలు మింగుతున్న ఇంకొందరు ఘనులు ఇది చాలదంటూ మరికొందరు ఘనులు ఏకంగా అక్రమించుకున్న వారు మిగిల్చిన కట్టనే ఏకంగా నదికి వారి పొలాలకు రాజమార్గాన్ని ఏర్పాటు చేసుకున్న వైనం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే మండల కేంద్రానికి సమీపంలోని రంగారెడి చెరువుకట్టను ధనబలం, రాజకీయ బలం ఉన్న ఓ ఘనుడు ఏకంగా చెరువు కట్టను నరికి తన పొలానికి రాజమార్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఇంత దౌర్జన్యంగా నేనే రాజును, నేనే మంత్రిని అంటూ భీష్మించుకొని చెరువు కట్టను నరికినా పట్టించుకునే ఏ ఒక్కరు లేరా అంటూ ఇరుగుపొరుగు ఉన్నా సన్నాకారు రైతులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. చెరువు కట్టను నరికిన విషయం అధికారులకు తెలిసి రాలేదా తెలియక రాలేదా ఇది అంతా తెలిసి అధికారులు మౌనంగా ఉన్నారా అంటూ రైతులు ఆరోపిసున్నారు. అక్రమణలకు గురవుతున్న చెరువులు, కుంటల సంగతి దేవుడెరుగు కనీసం చెరువు కట్టలైనా అక్రమణలకు గురికాకుండా రక్షించాల్సిన బాధ్యత లేదా అంటూ పలువురు రైతులు ప్రశ్నిసు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చెరువు కట్టను నరికి రహదారులు వేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకొని చెరువు కట్టలను బలోపేతం చేయాలంటూ పలువురు రైతులు కోరుతన్నారు.

## అంతర్జాతీయ ఇంగ్లీషు ఒలంపియాడ్ ఎస్ఓఎఫ్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన వివేకానంద హైస్కూల్ విద్యార్థులు



పాములపాడు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఒలంపియాడ్ 2025-26 సంవత్సరానికి నిర్వహించిన పరీక్షల్లో పాములపాడు శ్రీవివేకానంద విద్యా విహార్ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి మూడు గోల్డ్ మెడల్ సాధించారు. జోనల్ స్థాయిలో 7 మంది విద్యార్థులు డిస్టింక్షన్ లెవెల్-2కు ఎంపికయ్యారు. 72 దేశాల్లో 96,466 పాఠశాలలో సైన్స్ ఒలంపియాడ్ ఫెడరేషన్ నిర్వహించిన ఈ పోటీల్లో వివేకానంద విద్యావిహార్ విద్యార్థులు అర్హత సాధించారు. ఈనెల 8న కర్నూలులోని మాంటిస్సోరిలో జాతీయస్థాయి పరీక్షల్లో పాల్గొననున్నారు. నేషనల్ ఒలంపియాడ్ పరీక్షల్లో సాధించిన విద్యార్థులు 4వ తరగతి ఎం దోయజాక్షి జూటూరు, 6వ తరగతిలో వెంకట ఫణింద్ర, వైష్ణవి తుడిచర్ల, సింధు కృష్ణనగర్, తమన్ బన్నూరు, నాగేంద్రుడు పాములపాడు, 9వ తరగతి కావ్య చలిమిల్ల విద్యార్థులు ఎంపికయ్యారు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు నాగేంద్రడు 6వ తరగతి, సింధు 6వ తరగతి, తోయ జాక్షి 4వ తరగతి ఈసందర భ్ంగా పాఠశాల కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్ విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన అకాంక్షించారు. విద్యార్థులు ఈ స్థాయికి వెళ్లడం పట్ల ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల కృషిని కూడ ఆయన అభినందించారు.

# ఆ పాఠశాల విద్యార్థులకు.. అన్ని కష్టాలే..!



**రుద్రవరం, ఫి బ్రవరి 5, ప్రభాతవార్త:** మండల పరిదిలోని మాచినేనిపల్లె ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు అన్ని కష్టాలేనా అంటూ తల్లిదండ్రులు అందోళన చెందిన దుస్థితి ఏర్పడింది. పాఠశాలలో రెండు సంవత్సరాలకు పైగా విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లను నిర్మించుకునేందుకు కాంట్రాక్టరు వందకు పైగా సిమెంటు బస్తాలు దించి పాఠశాల తరగతి గదిలోనే ఉంచారు. దీంతో విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి అవస్థలు పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లు పూర్తిచేయకపోవడంతో అసంపూర్తిగానే మిగిలిపోయాయి, దీంతో విద్యార్థులు ఒకటికి, రెండుకు అత్యవసరంగా బయటకు వెళ్లాల్సి వస్తే ఉరుకులు, పరుగులు పెట్టుకుంటూ చెంబు నీటితో చేతపట్టి ముళ్లపొదల చుట్టు, పంట పొలాల గట్ల వెంట వెళ్లాల్సి వస్తుందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఏళ్ళ తరబడి విద్యార్థులకు అవసరమైన వసతులును పాఠశాలలో ఏర్పాటుచేయాల్సి ఉండగా అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ఏది ఏమైనా విద్యార్థులకు పాఠశాలలో అన్ని సౌకర్యాలు కొదవగానే ఉన్నాయంటూ గ్రామస్థులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి అధికారులు పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనిన కోరుతున్నారు.



నిధులు లేక పనులు నిలబడ్డాయి - ఎంఈవో-2 లక్ష్మీః పాఠశాలలో విద్యార్థులకు నిర్మించే మరుగుదొడ్ల నిర్మాణంలోనే అగిపోయిన సంగతి విధితమే. ప్రస్తుతానికి మరుగుదొడ్డను నిర్మించడానికి నిధులు లేక పనులు నిలిచిపోయాయి. విద్యార్థులకు అత్యవసర కాలకృత్యాలను తీర్చికునేందుకు ఒక మరుగుదొడ్డి ఉంది దాంతో వారి అవసరాలు తీర్చికుంటున్నారు. గతంలో పాఠశాల రూపురేఖలను మార్చేందుకు అప్పటి కాంట్రాక్టరు పనులు చేస్తు మధ్యలోనే నిలిచిపోవడంతో మిగిలిన సిమెంటు బస్తాలు ఎక్కడ పెట్టుకోవడానికి స్థలం లేక తరగతి గదిలోనే ఉంచి వాటిపై పట్టను కప్పిఉంచారు. నిధులు వస్తే విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

# జననేతకు.. పట్టాభిషేకం..!

**: కర్నూలు టీడీపీ రథసారథిగా ఆది కృష్ణమ్మ ప్రమాణ స్వీకారం..!**



**ఆదోని ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షురాలిగా వాల్మీకి ముద్దుబిడ్డ గుడిసె ఆది కృష్ణమ్మ నేడు బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఎం.ఆర్.సి ( ఎం ఆర్ సి ) కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఈ ప్రమాణ స్వీకార మహోత్సవం వేలాది మంది కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కోలాహలంగా జరిగింది. ఆది కృష్ణమ్మ వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో, ఈ కార్యక్రమానికి వాల్మీకి సంఘాల నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ముఖ్యంగా హులగుండ మండలం, గజ్జహళ్ళి గ్రామానికి చెందిన వాల్మీకి సంఘం నాయకులు, కార్యకర్తలు తండోపతండాలుగా తరలివచ్చి తమ ఆత్మీయ నేతకు ఘన స్వాగతం పలికారు. "వాల్మీకుల ఐక్యత వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేస్తూ ప్రమాణ స్వీకార ప్రాంగణాన్ని హోరెత్తించారు. ఈ సందర్భంగా గజ్జహళ్ళి వాల్మీకి నేతలు మాట్లాడుతూ.. వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన మహిళకు జిల్లా పార్టీ పగ్గాలు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆది కృష్ణమ్మ నాయకత్వంలో జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని, వాల్మీకి బిడ్డగా ఆమెకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. పార్టీ అగ్రనేతల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న టీడీపీ ప్రముఖులు పాల్గొని ఆది కృష్ణమ్మ ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన పార్టీ అధిష్టానానికి, తనకు అండగా నిలిచిన వాల్మీకి సోదరులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు శివలింగ, రాము, వెంకటేష్, గోవిందు, శేఖర్, భీమేష్, కె రాము, నరసింహ, ఎర్రిస్వామి, ఎల్లప్ప, వీరేష్, నాగరాజ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఆరాచక పాలన ..

**: ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నారు**



**ఆలూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆరాచక పాలన సాగుతున్నదని, ప్రశ్నించే గొంతులను అణిచి వేయాలనే లక్ష్యంతో టిడిపి మూకలు దాడులకు పాల్పడుతున్నాయని ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే భూషినే విరుపాక్షి అన్నారు. గురువారం మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపై దాడి జరిగిన నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని జోగి రమేష్ ఇంటిని ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి పరిశీలించి దాడి జరిగిన సంఘటనను అడిగి తెలుసుకొని వారి జోగి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని, వైసిపి నాయకులను అణిచి వేసేందుకు ఇటువంటి దాడులకు పాల్పడుతున్నదని, రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, పోలీసుల వైఫల్యమే దాడులకు కారణమని ఆయన తెలిపారు. వైసిపి జోగి రమేష్ కుటుంబానికి అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

## ఛలో పోతిరెడ్డి పాడు కు తరలిన రైతులు వైసిపి నాయకులు



**బనగానపల్లె ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** వైయస్సార్ పార్టీ పిలుపుమేరకు తలపెట్టిన చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమానికి గురువారం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఉదయమునుండే రైతులు నాయకులు పెద్ద సంఖ్యలో బనగానపల్లెలోని కాటసాని రామిరెడ్డి స్వగృహానికి చేరుకున్నారు మాజీ ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ శ్రీశైల జలాల్లో రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై మన పార్టీ పిలుపుమేరకు మనమంతా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద సమావేశం కావాల్సి ఉన్నదని అందరూ తమ వాహనాల్లో అక్కడికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరము పెద్ద ఎత్తున నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు రైతులు వాహనాల్లో పోతిరెడ్డిపాడు కు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

## చంద్రన్న వస్తాడు..

**రాజముద్రతో కలిగిన పాస్ పుస్తకాల పంపిణీ**



**ఎమ్మిగనూరు రూరల్ ఫిబ్రవరి 05ప్రభాతవార్త :** మండల పరిధిలోని కలగొట్ల గ్రామంలో ఫిబ్రవరి 6న జరుగు సీఎం చంద్రబాబు రాజముద్ర కలిగిన పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు. గురువారం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి, కలెక్టర్ ఏ సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ కలసి కలగొట్ల గ్రామం ఊరు చివరన కొండమ్మ చెరువు దగ్గర ఉన్న పొలంలో హెలిప్యాడ్ ల్యాండింగ్, మండల పరిషత్ స్కూల్ దగ్గర స్థలాన్ని పరిశీలించి ఏర్పాట్లు పూర్తి చేశారు. కట్టదిట్టమైన భద్రతలో ముఖ్యమంత్రి రాక ప్రజల కల నెరవేరిందని, గత వైయస్సార్ ప్రభుత్వంలో రైతులకు పాస్ పుస్తకాలపై జగన్ ముద్ర ఉండటం వలన బ్యాంక్ లోన్స్, మరి ఏఇతర అవసరాలకు వీలు లేకుండా ఉండడం వలన, వాటి ప్లేస్ లో కొత్త పాస్ పుస్తకాలు రాజముద్ర తో కలిగిన పాసు పుస్తకాల పంపిణీ చేయడం సంతోషకరమని ఎమ్మెల్యే బి.వి జయరాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్, తహసిల్దార్, ఇతర శాఖల అధికారులు మరియు తెలుగుదేశం పార్టీనాయకులు పాల్గొన్నారు.

## శ్రీనివాసులు మృతికి సంతాపం

**బనగానపల్లె ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**



పట్టణం లోని బంగారమ్మ తోట కాలనీ కి చెందిన ఏరువాసి శ్రీనివాసులు (వయసు 56సంవత్సరాలు) అనారోగ్య కారణాలతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అవుకు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాట సాని తిరుపాల్ రెడ్డిలు వారిస్వగృహమునకు వెళ్లి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట పాపిరెడ్డి సుదర్శన్ రెడ్డి, రామసుబ్బయ్య ,సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ సాక్షిగా అక్రమ గరుసు తవ్వకాలు..

**: బూతులకు దిగిన టీడీపీ మండల అధ్యక్షుడు!**
**: కంపెనీ ఉద్యోగులు, విలేకరులపై దుర్భాషలు..**
**: వివాదాస్పద నేతకే పార్టీ పదవా..?**





**ఆదోని క్రైమ్ ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఆదోని మండల పరిధిలోని దొడ్డనగేరి గ్రామ సమీపంలోని కొండ ప్రాంతంలో గ్రామపంచాయతీ అనుమతి లేకుండా అక్రమంగా గరుసు తవ్వకాలు చేపట్టడం బుధవారం తీవ్ర దుమారం రేపింది. ఈ మైనింగ్ వ్యవహారంలో సర్పంచ్ భర్త, టీడీపీ మండల అధ్యక్షుడు శివప్ప ప్రవర్తన ఇప్పుడు రాజకీయంగా హాట్‌టాపిక్‌గా మారింది. గరుసు మైనింగ్ వేలంపాట సుధాకర్ ఇన్ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు దక్కిన విషయం తెలిసిందే. సంస్థ ఉద్యోగులు భరత్, గురుమూర్తి, భాను ప్రసాద్‌లు తమ కంపెనీకి ప్రభుత్వ టెండర్ ద్వారా చట్టబద్ధంగానే వేలంపాట దక్కిందని, అయితే గ్రామ పరిధిలో తవ్వకాలకు స్థానిక అనుమతులు అవసరమని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో అక్కడికి వచ్చిన సర్పంచ్ భర్త, టీడీపీ మండల అధ్యక్షుడు శివప్ప, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడుతో ఫోన్‌లో మాట్లాడాలని ఉద్యోగులను కోరారు. ఫోన్ సంభాషణ జరుగుతుండగానే శివప్ప ఒక్కసారిగా ఆగ్రహావేశానికి లోనై భరత్‌పై తీవ్ర దుర్భాషలాడినట్లు ప్రత్యక్ష సాక్షులు ఆరోపిస్తున్నారు. "ఏ గాడిద కొడకా.. నువ్వెంత నీ బతుకెంత" అంటూ బహిరంగంగా బూతులు తిట్టారని చెబుతున్నారు. ఈ దురుసు ప్రవర్తనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో విమర్శల వర్షం కురుస్తోంది. వివాదాన్ని కవర్ చేయడానికి వచ్చిన విలేకరులపైనా శివప్ప అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. "మీరు ఎందుకు వచ్చారు? గొడవలన్నీ మీరే పెడతారు" అంటూ మీడియాను బెదిరించే రీతిలో మాట్లాడినట్లు జర్నలిస్టులు తెలిపారు. ప్రజాస్వామ్యంలో మీడియాపై ఇలాంటి వ్యాఖ్యలు అసహ్యకరమని స్థానికులు మండిపడుతున్నారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ.. కర్నూలు జిల్లా మొత్తం తమ కంపెనీకి టెండర్ దక్కిందని, ఒక టన్ను గరుసుకు రూ.90 ప్రభుత్వానికి చెల్లించి తీసుకునే విధానం ఉందని వివరించారు. అయినప్పటికీ వినకుండా శివప్ప బూతులు మాట్లాడారని ఆరోపించారు. ఇదే శివప్ప గతంలో ఎమ్మార్వో కార్యాలయంలో వీఆర్వోపై కూడా దుర్భాషలాడిన ఘటనలు ఉన్నాయని గ్రామస్తులు గుర్తుచేస్తున్నారు. ఇలాంటి వివాదాస్పద వ్యక్తికి టీడీపీ మండల అధ్యక్ష పదవి కట్టబెట్టడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్న ఈ వ్యవహారంపై టీడీపీ ఉన్నత నాయకత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు.



## రైలు ఢీకొన్న ప్రమాదంలో చిరుత పులి మృతి

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త;**



కుప్పగల్లు–కోసిగి రైల్వేస్టేషన్ల మధ్యన కి.మీ. నం. 520/2-4 డౌన్ లైన్ పక్కన ఓ చిరుతపులి చనిపోయిందని రైల్వే హెడ్ కానిస్టేబుల్ సి.శివరామయ్య గురువారం తెలిపారు. బుధవారం రాత్రి గుర్తు తెలియని రైలు ఢీకొని ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశరు. మృతిచెందిన చిరుత పులిని సంబంధిత ఫారెస్ట్ అధికారిణికి స్వాధీనం చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## ప్రమానా స్వీకారం చేసిన రామకృష్ణ నాయుడు

**ఎమ్మిగనూరు. ఫిబ్రవరి 05 ప్రభాతవార్త;**



జిల్లా పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బోయ రామకృష్ణ నాయుడుగురువారం ప్రమాణ స్వీకారం చేశాడు. ముందుగా ఆదోని టీడీపీ మాజీ ఎమ్మెల్యే, ఇంచార్జి మీనాక్షి నాయుడు చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేయించారు, ఈ సందర్భంగా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బోయ రామకృష్ణ నాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర్ రెడ్డి ఆశీస్సులతో పదవి అదృష్టంగా భావిస్తున్నాను బాధ్యతయూతంగా పని చేస్తూ టిడిపి పార్టీ కొరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు, నాతోటి మిత్రులు కూడా జిల్లాలో పదవులను పొందారని వారికి కూడా అభినందలు తెలిపారు.

# అలగనూరు రిజర్వాయర్ ను సంధదర్శించిన బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

- సి,యం.చంద్రబాబును విమర్శించేందుకే వైసిపి సభ
- అది రాయలసీమ ఎత్తిపోతల పథకం కాదు నెల్లూరు ఎత్తిపోతల పథకం
- వైసిపి లూట్‌మార్ రాజకీయం చేస్తోంది : మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి




**నందికొట్కూరు, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త :** రాయలసీమ పేరుతో నెల్లూరుకు నీళ్ళు తరలించేందుకు వైసిపి ప్రజా ధనం దోచుకుందని, రాయలసీమ ను వైసిపి నయవంచన చేసి సిగ్గులేకుండా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పై అబాండాలు వేస్తు వైసిపి బ్లేమ్ గేమ్ ఆడుతున్నదని టిడిపి సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గం లోని అలగనూరు రిజర్వాయర్ పరిశీలించి కట్ట తెగిన చోట విలేకర్ల సమావేశం నిర్వహించి రిజర్వాయర్ దుస్థితిపై మాట్లాడుతు బైరెడ్డి మాట్లాడుతు జగన్‌మోహన్‌రెడ్డి నిర్వాకం వలన కేవలం రూ.1.50 కోట్లతో మరమ్మత్తులు పూర్తి అయ్యేవని నిధులు ఇవ్వనందుకు నేడు రూ.60 కోట్లకు మరమ్మత్తులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలన నిర్లక్ష్యం కు సాక్ష్యంగా ఉన్న తెగి రిపేరుకు ఎదురు చూస్తున్న అలగనూరు రిజర్వాయర్ లో వైసిపి సభ పెట్టిఉంటే బాగుండేదని. సీమ ఎత్తిపోతల పథకం వద్ద వైసిపి నేతలు సభ పెట్టడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపిలో ఒక్క నాయకుడికి కూడా వ్యవసాయంపై అవగాహన లేదని, ఉన్నవాళ్ళందరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులేనని, రిజర్వాయర్ కట్ట తెగిపోయి గత అయిదేళ్ళలో వైసిపి పట్టించుకోలేదని. వారికి క్యూసెక్కులు అంటే ఏమిటో వారికి తెలియదని ఆయన ఎద్దేవ చేశారు. ఎవరిని మభ్యపెట్టాలని ఈ సభ పెట్టారని, రాయలసీమ ఎత్తిపోతలకు అనుమతులు లేకుండా జగన్ మొదలు పెట్టి ఆయన పాలనలోనే గ్రీన్ ట్రిబ్యునల్ నిలిపి వేస్తే ఇప్పుడు సి.ఎం.చంద్రబాబు ఆపారని నిందలు వేయడం వైసిపి నాయకులకే చెల్లిందని, రాయల సీమలో ఏ ప్రాజెక్టు పూర్తి చేయలేదని వైసిపిలో క్యూసెక్కు, టి.ఎం.సి.లకు కూడా తెలియని నాయకులు ఉన్నారని ఆయన తెలిపారు. రాయలసీమ పేరుతో జగన్ దోచుకున్న నిధులు జగన్ నుంచే రికవరీ చేసి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని బైరెడ్డి డిమాండ్ చేశారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామరావు రాయలసీమ కరువు కష్టాలు చూసి వలస నివారణకు తెలుగుగంగ, ఎస్ఆర్‌బిసి, జి.ఎన్.ఎస్.ఎస్. హెచ్.ఎన్.ఎస్.ఎస్. ప్రాజెక్టులు చేపట్టారన్నారు. రాయలసీమ సి.ఎం.జగన్ పాలనలో సీమ ఎక్కువ నష్టపోయిందని తీవ్రంగా విమర్శించారు. గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తి చేస్తానని జగన్ మరిచిపోయారని, కడప జిల్లాలోని సర్వరాయ సాగర్ ప్రాజెక్టు నీళ్ళు ఒక్క ఎకరాకు పారకుండా చేసి తన పర్యవేక్షణలోని భారతీ సిమెంట్ పరిశ్రమకు జగన్ మామ రవీంద్రనాథ్‌రెడ్డికి చెందిన సుమారు 700 ఎకరాల బత్తాయి తోటలకు సాగు నీరు ఇస్తుందని ఇది జగన్ రైతులను మోసం చేయడం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు సిద్దేశ్వరం వద్ద తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం కోసం తమ పోరాటంలో కలిసి రావాలన్నారు. ఈ కార్య క్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి.సుధాకర్‌రెడ్డి, రోళ్ళపాడు గ్రామ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, జలకనూరు స్వామిరెడ్డి, కౌన్సిలర్ చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## నగర అభివృద్ధికి సహకరించాలి

**- నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్**



**కర్నూలు మున్సిపల్, ఫి బ్రవరి 5, ప్రభాతవార్తః** నగరపరిధిలోని దామోదర సంజీవయ్య కూడలి నుండి కెవిఆర్ గార్డెన్స్ వరకు చేపట్టనున్న 340-సి రహదారి విస్తరణలో ప్రభావితమయ్యే ఆస్తి యజమానులు నగరాభివృద్ధికి స్వచ్ఛందంగా సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ కోరారు. గురువారం చెక్‌పోస్టు సమీపంలోని సంతోష్ ఫంక్షన్‌హాల్ ఎన్‌హెచ్-340 రహదారిలో ప్రభావిత ఆస్తి యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర భవిష్యత్తు రవాణా అవసరాలను దృష్టిలో వుంచుకొని రహదారి విస్తరణ అత్యంత కీలకమని పనులను త్వరితగతిన ప్రారంభించేందుకు ప్రభుత్వం స్పష్టమైన అదేశాలు జారీచేసిందన్నారు. ఏవరు నష్టపోకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆస్తులు కోల్పోతున్న వారికి టిడిఆర్ బాండ్ల రూపంలో భవనాలు, నగదు రూపంలో తగిన పరిహారం అందజేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే టిడిఆర్ బాండ్లు అందజేసినట్లు పేర్కొంటు మిగిలిన వారికి కూడ త్వరలో అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఏడుగురికి టిడిఆర్ బాండ్లు అందించినట్లు మరో 20 మందికి పంపిణి చేసే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. పత్రాలన్ని సమర్పించి ప్రభావితులందరు ఒకేసారి సహకరిస్తే పరిహారం పంపిణి త్వరలో పూర్తిచేసి రహదారి విస్తరణ పనులు వేగంగా ప్రారంభించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిసిపి వెంకరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు అభినయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆమె వచ్చిందని చెప్పండో...ఇన్నాళ్లు ఒకఎత్తు ఇకనుండి ఒకేత్తు

**– ఫైర్ బ్రాండ్‌గా పేరొందిన కోట్ల సుజాతమ్మ**



**బేతంచెర్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్తః** తెలుగు చలన చిత్రరంగంలో ఓ ఊపు ఊపిన డైలాగ్ లాగ ఆమె వచ్చింది చెప్పండో అంటూ టీడీపీ శ్రేణులు ఫైర్ బ్రాండ్‌గా పేరొందిన మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పార్టీ బాధ్యతలను నియోజకవర్గంలో దాదాపుగా ఫుల్‌చార్జ్‌గా తీసుకుంటుండడంతో నూతనోత్సవం కనిపిస్తోంది, 2024 ఎన్నికల్లో కోట్ల కుటుంబం నుండి రాజకీయ ప్రత్యర్థిని ఎదుర్కొనేందుకు సరైన అభ్యర్థిగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డిని బరిలోకి దించడం జరిగింది. అలాగే సుజాతమ్మ సైతం ఎమ్మెల్యే టిక్కెటును అశించినప్పటికి ప్రతి కుటుంబానికి ఒకే టికెట్టు కేటాయించాలని అధికారంలోకి వచ్చిన తరువాత ఏదైనా న్యాయం చేస్తానని చంద్రబాబు చెప్పడంతో 2024 ఎన్నికల బరిలో ఎక్కడ నుండి పోటీచేయకపోగా భర్త సూర్యప్రకాష్‌రెడ్డి గెలుపుకోసం పనిచేయడం సూర్య ప్రకాష్‌రెడ్డితో పాటు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఘనవిజయం సాధించడం జరిగింది. అప్పటికే గత ప్రభుత్వం తమపై చేసిన అరాచకాలకు అధికారంలోకి వస్తే వడ్డీతో సహాచెల్లిస్తామనుకున్న కూటమి పార్టీల నాయకులకు, కార్యకర్తలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఛాన్సు ఇవ్వకపోవడంతో రాష్ట్రంతో పాటు నియోజకవర్గంలో రాజకీయం స్తబ్ధతగా కొనసాగుచురావడం జరిగింది. దీనికి తోడు ఎంతో సౌమ్యుడిగా వ్యవహరించే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, అధికార యంత్రాంగం పట్ల మృదువుగా వ్యవహరించడం జరిగింది. ఈతరుణంలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ గత రెండు మూడు వారాలుగా నియోజకవర్గంతో పాటు మండలంలో పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తు అధికార యంత్రాంగాన్ని మందలించడం మొదలుపెట్టింది. దీంతో కార్యకర్తల్లో నూతనోత్సహం వెల్లువిరుస్తుంది. గతంలో ఎమ్మెల్యేగా కోట్ల సుజాతమ్మను ఫైర్ బ్రాండ్‌గా చేసిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆమె వచ్చిందని చెప్పండో అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక నుండి ప్రత్యర్థుల పాలిట ఆమె శివంగిగా వ్యవహరిస్తుందని కార్యకర్తలు, నాయకులకు కల్పవృక్షంగా మారుతుందని ఆశాభావం వ్యక్తమవుతుంది. ఏది ఏమైనా ప్రస్తుతం కొనసాగుతున్న టీడీపీ శ్రేణుల నిరుత్సాహానికి నూతన ఉత్తేజితాన్ని కోట్ల సుజాతమ్మ రాక నింపుతుందో వేచిచూడాల్సిందే.

## చలో పోతిరెడ్డిపాడు పై ఘాటుగా విమర్శలు..

**: వైసిపి పాలనలో రాయలసీమ ప్రాజెక్టులకు ఏమీ వెలగబెట్టారు**

**ఆత్మకూరు ఫిబ్రవరి 5 ప్రభాతవార్తః** ప్రజల ఆస్తులకు ప్రభుత్వ రాజముద్రతో కూటమి ప్రభుత్వం భరోసా కల్పించిందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ లా ఆధ్వర్యంలో గురువారం గురువారం ఆత్మకూరు మండల పరిధిలోని గ్రామంలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ముందుగా గ్రామ రైతుల సమస్యలు, ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురాగా ఆ సమస్యలను తక్షణమే పరిష్కార మార్గం చూపిస్తామని భరోసా కల్పించారు. 809 మంది గ్రామ రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీమ వైసిపి నేతల పోతురెడ్డిపాడు పై వైసిపి నేతలు చేస్తున్న మోసం రాజకీయాలపై ఘాటుగా స్పందించారు.



# కొండలలో కాలిపోతున్న.. చెట్లు..!

**: ఫారెస్ట్ అధికారులు ఎక్కడయ్యా.. కాలి బూడిదవుతున్న వృక్ష సంపద**

**ప్యాపిలి ఫిబ్రవరి5ప్రభాతవార్త:** వృక్ష సంపదను కాపాడాలని ప్రచారం చేస్తున్నప్పటికీ ఆచరణలో మాత్రం కనిపించడం లేదు. అడవి, కొండలలో ఉన్న వృక్ష సంపదను కాపాడడానికి ఏర్పాటుచేసిన అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల నిర్వీర్యంగా మారుతోంది. అప్పుడప్పుడు అటవీ ప్రాంతంలో మంటలు చెలరేగి చెట్లు ఖాళీ బూడిద అవుతున్నప్పటికీ ఫారెస్ట్ సిబ్బంది పట్టించుకోవడం లేదు. దీనితో పచ్చదనంతో కళకళ లాడాల్సిన అటవీ ప్రాంతం బోసిపోయినట్లుగా కనిపిస్తోంది. డోన్ ఫారెస్ట్ రేంజ్ కు సంబంధించిన నారాయణపురం బీట్ పెద్దపాయ కొండలలో చెట్లు అగ్నికి ఆహుతిగా మారుతున్నాయి. ఫారెస్ట్ ప్రాంతంలో టేకు చెట్లు, జంతువులు, వృక్ష సంపదలు కాలి బూడిద అవుతున్నప్పటికీ డోన్ అటవీ శాఖ సిబ్బంది అడ్రస్సు కనిపించడం లేదు. ఫారెస్ట్ సిబ్బంది ఎక్కడ ఉన్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అటవీ ప్రాంతంలో నిక్షిప్తమైన విలువైన ఖనిజ సంపద తరలి పోతున్నప్పటికీ, పచ్చదనం పంచే పచ్చదనం పంచే పచ్చ చెట్లు కాలిపోతున్న స్పందించే నాథుడే కరువయ్యారని ప్రజలు వాపోతున్నారు. ప్యాపిలి మండలంలో అతి పెద్దదైన పెద్ద పాయ ఫారెస్ట్ కొండలను రక్షించాల్సిన అటవీ శాఖ సిబ్బంది పట్టి పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దాదాపు 50 ఎకరాలలో వృక్ష సంపద అగ్గికి అయినట్లు స్థానికులు చెప్తున్నారు. పచ్చదనం భాగంగా పెంపులో భాగంగా చెట్లను పెంచడం అట్నుంచి ఉన్న చెట్లను కూడ కాపాడలేని దుస్థితిలో ఫారెస్ట్ సిబ్బంది ఉండటం శోచనీయం. ప్రకృతిలో భాగమైన అటవీ సంపదను పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్న అటవీ శాఖ సిబ్బంది అధికారులు నిర్లక్ష్యం పాటలు పయనిస్తున్నారు. అదే నీవల్ల పచ్చగా ఉండాల్సిన అటవీ ప్రాంతం శూన్యమైన ప్రదేశంగా కనిపిస్తోంది. ఇప్పటికైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డోన్ ఫారెస్ట్ రేంజ్ అధికారులు సిబ్బందిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు..

